# నీడ

## పడమర గాలిలావచ్చి వ లేదు,

ప్రసాదం.

వాలకంలో ఆ వేడి సెగా అనిపిస్తూనే వున్నై.

సిగరెట్‌ని కసిగా వూదేస్తున్నాడు, ఉఫ్ ఉఫ్ మంటూ. నుదుటి మీద నరాలు బిరుసెక్కి ముడిపెట్టిన నులక తాడులా కనిపిస్తున్నై.

కుర్చీలో కూర్చున్నాడు. ఏదో పత్రికని చేతిలోకి తీసుకుని, మరుక్షణం చిరాగ్గా దాన్ని నా మంచం మీద గిరవాటేశాడు. నేను మంచం మీద లేచి కూర్చున్నాను.

ఏదో జరిగిందని తెలుస్తూనే ఉంది. నేనుగా పలకరిస్తే- ప్రసాదం పొంగుని ఆపడం కష్టం. క్షణాల తర్వాత వాడే చెప్తాడు

వాడి తత్వం నాకు తెలియనిదా మరి. నీళ్ళలో నీళ్ళలా కలసిపోయిన వాళ్ళం మేమిద్దరమూ.

బాల్కనీలోకి వెళ్ళి, పిట్ట గోడ మీదికి వంగి, ఒకటి రెండు సార్లు కేకరించి వుమ్మేసి- తిరిగి గదిలోకి వచ్చాడు. కుర్చీని నా కాళ్ళవారగా లాక్కుని కూర్చున్నాడు.

కిటికీలోంచి బయటికి చూస్తున్నాన్నేను. పక్క డాబా మీద మూలగా వుంచిన పచ్చ గడ్డిని కిందికి తీసుకుపోతున్నాడు, ఆ యింటి వారబ్బాయి గోపి. వాడు పదేళ్ళ వాడు. బుజాన జందెం పోగు, నుదుట విభూతి రేకలు. పింజె పోసి కట్టిన పంచె! శుద్ధ శ్రోత్రియ కుటుంబంలో ఆరో సంతానంట గోపి. వాళ్ళ నాన్న వైదీకం చేస్తాడు.

"నాకు మనుషుల మీదా, వాళ్ళ చేష్టల మీదా విరక్తి పుడ్తోంది. ఛీ. ఛీ. పెంట బుద్ధులూ, పెంట ఆలోచనలూ"

ప్రసాదం కేసి చూసేను. క్రింది పెదవిని పై పంటితో నొక్కి, మరో సిగరెట్‌ని పాకెట్‌లోంచి తీస్తున్నాడు.

"ఏమైంది?" అడిగేను.

"మా రాఘవరావ్ మావ గారింట్లో ఘనమైన సన్మానం జరిగింది. [illegible] చేతు, తోనిపి, తల పక్కకి తిప్పుకున్నాడు.

"వివరంగా చెప్పు" —

"నే వెళ్ళేసరికి వాళ్ళింట్లో హోమ్ పార్లమెంట్ జరుగుతోంది. మా అత్త – భర్తకి, ఆమె అత్తకి, తన పిల్లలకీ ఉపన్యాసం యిస్తోంది. సారాంశం ఏమిటంటే— ప్రసాదంగాడి రాకపోకలకి మరీ అర్థూ అపూ లేకుండా పోతోంది. వాడి తిరుగుడూ, ప్రవర్తనా చూస్తుంటే నాకెందుకో రెండు విధాల అనుమానంగా ఉంది. వాడి ఆరాటం మన నళినిని చూసయినా కావాలి, లేదా ఉన్నట్టుండి మన దగ్గర కొంత డబ్బు ఉడాయించుకుపోవడమైనా కావాలి. ఇదీ ఆమె నన్ను విశ్లేషించి తీసిన ఫొటో."

నేను సన్నగా నవ్వాను. నా నవ్వు ప్రసాదంకి చిరాకేసింది.

ఆమె భయానికి అర్థముంది ప్రసాదం. ఆడపిల్ల తల్లి, డబ్బున్నవాళ్ళు. అందులోనూ ఆ ఆడపిల్ల ఎమ్మే చదివి లెక్చరర్‌గా పనిచేస్తున్న యువతి."

"అంతమాత్రాన యింత దారుణంగా ఆలోచించడమేనా?"

అవును. పరిస్థితులూ, పరిసరాలూ



అలాంటివి. నేన్నికు గంటలో కూడా ఒకసారి చెప్పేను గుర్తుందా. నువ్వు కేవలం ఒక ప్రైవేట్ కంపెనీలో స్టెనోవి. నీ ఆకారం, వేషధారణా— చూసేవాళ్ళకి నువ్వు ఏ పూటకాపూట కనష్టపడి నెత్తిన చెయ్యిపెట్టి బతికే రకానివనే అభిప్రాయాన్ని కలుగజేస్తయ్. మరి, అలాంటి పరిస్థితుల్లో— నువ్వెంత బంధుప్రీతితో, ఆప్యాయతతో, నిష్కల్మషంగా మీ బంధువుల యిళ్ళకు తిరిగినా— వాళ్ళకి మాత్రం నీపట్ల చులకనభిప్రాయం కలగుతుంది. ఈ వాస్తవాన్ని నీకు నేను యిదివరకే చెప్పాను. మీ అత్తయ్య నా ఆలోచన నిజమని ఋజువు చేసింది. అంతే."

"ఆ. అంతే. ఆమె దగ్గ మీద అశకలవాళ్ళయితే, వాళ్ళ యింటికి వెళ్ళినప్పుడల్లా పళ్ళూ, పూలూ, మిఠాయిలు, బిస్కట్లూ తీసుకుపోతామా, షికార్లకూ సినిమాలకూ నా డబ్బులు పెడతూనూ ఎందుకు తిరుగుతామా?"

అదే నేనూ అడుగుతున్నాను. అయినా, నీకెందుకురా ప్రసాదం ఈ తిరుగుళ్ళంటే ఏమ్నావా? మా అత్తయ్య, నా మామయ్య, మా నళిని, మా రవి అంటూ అక్కడికి పోతావాయె. అదేమంటే ఒంటరివాణ్ణి, నా అవసరాలకి ఎంత కావాలి?— అని ఎదురు ప్రశ్న వేస్తావ్. నీకు తగలాల్సిన దెబ్బే తగిలింది. అంతే కావాలి" చిరుకోపంతో అన్నాను.

"అంటే బాంధవ్యాలు ఇంతలో ఉన్నాయన్న మాట"

"అవును. విలువలు త్వరత్వరగా మారిపోతున్నయ్. ఇది ఈ యుగలక్షణం భాయ్. మరీ సీరియస్‌గా తీసుకోకు. నీ పని నువ్ చేసుకుపో. ఎప్పుడో వాళ్ళు కనిపిస్తే "హలో" అని సాగిపో. అంతే"

చాలాసేపు మౌనంగా కూర్చుండిపోయాడు, ప్రసాదం.

చీకటి పడింది.

ఆదివారం వాతావరణం— వీధిలో ధ్వనిస్తోంది.

కుర్చీలోంచి లేచి బయటకి బయల్దేరాడు, ప్రసాదం.

"ఎక్కడికి?" అసంకల్పంగా అడిగేను.

"మధు వాళ్ళింటికి పోయొస్తాను"


నేనేమీ మాట్లాడలేదు. ప్రసాదం వెళ్ళిపోయాడు.

# విహారి

నాలో నేను నవ్వుకున్నాను. దాంగుంటలో కుక్క సామెత గుర్తుకొచ్చింది. ప్రసాదం చిత్రమైన మనిషి. అతనికి బంధుప్రీతి జాస్తి. అలాగే స్నేహానికి ప్రాణమిస్తాడు. నాకు ప్రాణస్నేహితుడు.

ప్రసాదం అమ్మా నాన్నా అతని చిన్నప్పుడే పోయారు. మామయ్య, ఇతర బంధువులూ—అతని పెంపకాన్ని గురించి మొహాలు చూసుకుంటుంటే— అతని అమ్మమ్మగారు పీరు అనే మాటలని పట్టించుకోకుండా— అతన్ని శరణాలయంలో చేర్పించేసిందట. ఆ తర్వాత కొన్నాళ్ళకి ఆమె కాలం చేసిం…

తన కాళ్ళ మీద తాను నిలబడటం ప్రారంభించాక, ప్రసాదంకి తన వాళ్ళు






వాళ్ళ పట్ల అభిమానం పెరిగింది. తానొక ఉద్యోగస్తుడైనాడు. బంధువుల ఇళ్ళకి వెళ్ళడం, తరచూ అక్కడ పదిమందితో కలిసి సరదాగా గడపడం. అతనికి అభిమాన విషయాలైనాయి. ప్రసాదం మామ రాఘవరావ్, అతని బాబాయ్ చంద్రశేఖరం, ఇంకా నాలుగైదు కుటుంబాల దూరపు బంధువులు— అంతా ఈ వూళ్ళో వున్నారు.

ప్రసాదం మనస్తత్వాన్ని గురించి నాలో నేను వితర్కించుకుంటుంటే ఆశ్చర్యంగా వుండేది నాకు.

న్యాయానికి బంధువులందరిచేతా ఆదరింపబడలేదని తెలుసు కనుకా, శరణాలయంలో పెంచబడిన వాస్తవం తెలుసుకనుకా- ప్రసాదం ఈ జనానికి దూరంగా వుండాలి. ఇంకా తరచి చూస్తే వాళ్ళ పట్ల అంతరాంతరాల్లో అతనికి కోపమో, ద్వేషమో పేరుకుపోయి వుండాలి. కానీ, దానికి విరుద్ధంగా అతనికి బంధుప్రీతి ఉబుకుతోంది.

రాఘవరావ్ మామయ్యగారింట్లో ధ్వనించిన నిరసనకు బాధపడిన ప్రసాదం- ఆ వెంటనే మధు వాళ్ళ ఇంటికి వెళ్ళటం- మరీ విడ్డూరంగానే తోచింది నాకు.

మధు చంద్రశేఖరం గారి అబ్బాయి. అంటే ప్రసాదంకి బాబాయి కొడుకు. అతను ఏదో కంపెనీలో పెద్ద ఉద్యోగంలో ఉన్నాడు. మధు భార్య వసంత కూడా కార్పొరేషన్‌లో ఆఫీసరు. వాళ్ళకో అబ్బాయున్నాడు. వయస్సు పదేళ్ళు. పేరు రాజు. రాజు అంటే ప్రసాదంకి వల్లమాలిన ప్రేమ, అభిమానం. అందువలన కూడా ప్రసాదం తరచుగా మధు వాళ్ళింటికి వెళ్తూ ఉంటాడు. ఇవన్నీ అతని ద్వారా నాకు తెలిసిన వివరాలే!

ఉదయం నుంచీ గదిలోనే కూర్చుండిపోయానేమో- మనస్సుకి ఇరుగ్గా తోస్తున్నది. అఖిలన్ నవల 'చిత్రసుందరి' పూర్తి చేశాను. వేరే ఏదైనా పుస్తకం తీద్దామా అనిపించింది. కానీ చదివి చదివి పుస్తకాలంటేనూ విసుగ్గానే వుంది.

క్లబ్బు దాకా పోయి, కాస్సేపు టి.టి. ఆడి, వస్తూ వస్తూ హోటల్లో భోంచేసి రావచ్చని లేచి బయటకి బయల్దేరాను.

ఆకాశం మబ్బులు కమ్మింది. చల్ల గాలి వీస్తోంది. ప్రాణం తేరుకున్నట్లు అయింది. పేవ్‌మెంట్ మీదుగా నడక సాగించాను.

-రాత్రి పది గంటలవుతోంది. పుష్పవర్షంలా తుంపర మొదలైంది.

-ఇంటికి చేరేను.

గుమ్మంలో ఎదురైనాడు గోపి. "ఉండండి. మీతోస్తే చెప్పమంది మా అక్క" అంటూ గబగబా వాళ్ళింట్లోకి పరుగెత్తాడు. ఏమీ మాట్లాడే అవకాశం ఇవ్వలేదు నాకు. తలుపు తీసి లైట్ వేసుకు కూర్చున్నాను.

సరళ వచ్చింది. "మీ ఫ్రెండ్ ప్రసాదం గారు వూరికి పోయానని చెప్పమన్నారు. నాలుగైదు రోజుల తర్వాత వస్తారట" అంది కూర్చుంటూ. ఈ వార్త చెప్పటానికి తానుగా ఎందుకు రావాలో అర్థం కాలేదు నాకు.

సరళతో నాకు గోపి ద్వారా పరిచయం. మొదట్లో తరచుగా మా గదికి వస్తూ వుండేది. హైస్కూలు చదువుతో ఇంట్లో కూర్చున్న పిల్ల. పుస్తకాలూ, పత్రికలూ తీసుకుపోతూ వుంటుంది. సరళకి ఇంకా చదువుకోవాలనే వుత్సాహం వుంది. ప్రయివేటుగా బిఏకి తయారవవచ్చని నేను ప్రోద్బలిస్తే- వాళ్ళ నాన్న అతి కష్టం మీద ఒప్పుకున్నారు. నా గురుత్వంలో ఎంట్రెన్స్ టెస్ట్ పాసయి, మొదటి సంవత్సరం పరీక్షకి తయారౌతోంది.

"మీతో మాట్లాడాలి" అని పమిట కొంగుని వేలితో ముడిపెడుతూ నేలచూపులు చూడసాగింది.

"వాళ్ళ రాఘవరావ్ మామయ్యగారింట్లో జరిగిన సంఘటనకి మీ ఫ్రెండ్ చాలా బాధపడుతున్నారు. అందుకనే ఈ వూరు ప్రయాణం పెట్టుకున్నారు." అని ఒక్క క్షణం ఆగింది. తలని కుర్చీకి ఆనించి ఇంటి కప్పును చూస్తూ కూర్చుంది. క్షణాలతర్వాత అన్నది. "నన్ను కూడా తనతో రమ్మన్నారు."

నేను ఉలిక్కిపడ్డాను. సరళ, ప్రసాదుల మధ్య స్నేహం, చనువూ చాలా దూరం నడిచేయనిపించింది.

"తనకు కంపెని కావాలిట. మా నాన్న సంగతి తెలుసుగా. మీ దగ్గర చదువుకోసం వస్తుంటేనే రోజూ సాధిస్తూ వుంటాడు. ఒంటరిగా గడపదాటటమంటే-మా ఇంట్లో ఎనిమిది తలాలూ లేచివస్తాయి. రాలేనని చెప్పాను. మీరు వెళ్ళి రాకూడదూ!" అని నా కళ్ళల్లోకి చూసింది.

సరళ చాలా ఎదిగిపోయింది అనిపించింది. నిన్న మొన్నటిదాకా సరళని చూస్తుంటే- 'చింతచిగురు పులుపనీ, చీకటంటే నలుపనీ చెప్పిందే తెలియనీ చిలిపి పిల్ల, అది చెరువులోన ఈదుతున్న చేపపిల్ల' అని అనుకుంటూ వుండేవాణ్ణి. ఇవాళ నా అభిప్రాయం మార్చుకోవాలనిపిస్తోంది.

"ఇంతకీ ప్రసాదం ఎక్కడికి వెళ్ళినట్లు?" అడిగేను.

"తెలీదు. రాజుని తీసుకుని వెళ్తారేమో అంటూ గబగబా వెళ్ళిపోయారు"

"చిత్రమైన మనిషి" అనుకుంటూ లేచాను. సరళకూడా లేచింది, గుమ్మం దాకా సాగనంపి, నేనూ బయటికి కదిలేను.

నేను మధు ఇంటికి వెళ్ళేసరికే రాజుని తీసుకుని వెళ్ళిపోయాడు. ప్రసాదం, తిరుపతి చంద్రగిరి పోయొస్తామని వెళ్ళాడట.

వారం గడిచింది.

తెల్లవారుతూనే వచ్చాడు, ప్రసాదం. తలుపు తీయగానే కళ్ళొత్తుకుంటూ బావురుమన్నాడు. ఆశ్చర్యంతో గతుక్కుమన్నాన్నేను. మెల్లిగా నడిపించుకుంటూ వచ్చి, నా మంచంమీద కూర్చోబెట్టాను. అతని అరచేతిని నా చేతుల్లోకి తీసుకుని ఆలనగా నొక్కాను. వెక్కిళ్ళ పర్యంతంగా వుంది ప్రసాదం పరిస్థితి, తనుమానును సంబాళించుకోవడానికి చాలాసేపు పట్టింది. ఆ తర్వాత చెప్పాడు. తాము వెళ్ళినప్పుడు చంద్రగిరిలో భారీవర్షంట. రాజూ తనూ ఆ వర్షంలో తడిసేరట. ఆ సాయంత్రం నుంచి రాజుకు తీవ్రమైన జ్వరంట. రాత్రికి ఇంటికి తీసుకు వచ్చాడుట.

"ఇద్దాతేరి నాలుగురోజులైంది. రాజుని కంటికి రెప్పలా చూసుకుంటూ అక్కడే వుండిపోయాను. ఈ నాలుగురోజుల్లోనూ జ్వరం తగ్గకపోగా, కాళ్ళూ చేతులూ చచ్చుబడినై. ఒళ్ళంతా నొప్పులు. పిల్లవాడు బెడ్‌లో కూడా కదలలేక పోతున్నాడు. రాత్రి కార్లో మద్రాస్ తీసుకుపోయారు" అని ఆపేడు. రుమాలుతో మొహం తుడుచుకుని మళ్ళీ అన్నాడు, "వెళ్తూ వెళ్తూ మధు, వసంత అన్నమాటలు గుర్తుకొస్తుంటే తల బాదుకు చావాలనిపిస్తోంది. కావాలని నిలువునా వాళ్ళ పిల్లవాణ్ణి ఈ గండంలోకి తోశానట నేను. నేనూ మద్రాస్ వస్తానంటే వీల్లేదన్నారు"


నాకూ బాధకలిగింది. "నీ బంధుప్రీతి చివరికి నీకు అన్నీ బాధల్నే కొని తెస్తోంది" అన్నాను.

ఆ తర్వాత నాలుగు రోజులకి రాజు చనిపోయాడు.

మధు, వసంతల దుఃఖాన్ని చూడలేకపోయాం మేము. ప్రసాదం బాబాయి - చంద్రశేఖరం గారితో సహా వాళ్ళంతా రాజు మరణానికి ప్రసాదమే కారణమని తిట్టిన తిట్టు తిట్టకుండా దూషించేరు.

ఆ రోజు

ఒక రాత్రివేళ ఎందుకో మెలకువ వచ్చి చుట్టూ చూశాను. గదిలో ప్రసాదం లేడు. అతని సూట్‌కేస్ కూడా లేదు అంతే.



ప్రసాదం ఏమయ్యాడో, ఎటుపోయాడో ఎవరికి తెలిలేదు. అతన్ని నేను మళ్ళీ కలుసుకోలేదు.

నాకు బెంగుళూరుకు ట్రాన్స్‌ఫర్ అయింది. శకుంతలతో నా పెళ్ళి జరిగింది. నేనొక ఇంటి వాణ్ణయి సంసార గొడవల్లో పడిపోయాను.

నాలుగేళ్ళు గడిచేయి.

ప్రసాదం నుంచీ ఉత్తరం వచ్చింది. అనూహ్యమైన పరిణామం. ఆనందంతోనూ, ఆశ్చర్యంతోనూ చదివేను. "మూర్తి - డిశంబరు 18న నా పెళ్ళి. పెళ్ళి కూతురు నీ శిష్యురాలు - సరళే, గుర్తుంది కదూ, అవధాన్లగారమ్మాయి. అదే గోపి అక్కయ్య. పెళ్ళి తిరుపతిలో. నాకు బంధుప్రీతి ఎక్కువ అనీ, దాన్తో అనవసరంగా ఇబ్బందులు కొని తెచ్చుకుంటాననీ అంటూ ఉండేవాడివి నువ్వు. నిజమే. బంధుప్రీతి అనేది ఒక ఉన్మాదం అయితే, స్నేహం అనేది ఒక వ్యసనం. అంటోంది - మీ సరళ. నాతో నీ స్నేహం వల్లనే తనతోనూ నేను స్నేహం చేశానట; ఆ స్నేహం వల్లనే నేను తనను ప్రేమించానట; వాళ్ళనాన్నా వాళ్ళంతా వొద్దన్నా కూడా నేను తనను పెళ్ళిచేసుకుంటున్నానట. నువ్వేమంటావో మరి. పెళ్ళికి నువ్వు వస్తావని నాకు నమ్మకం. ఉంటాను మరి. నీ ప్రసాదం."

ప్రసాదం గురించి ఆలోచిస్తూ కూర్చుంటే— "అనారోగ్యానికి గురిచేసే తినుబండారాలనే రోగి జిహ్వ కోరుతూ వుంటుంది. అవే అతనికి మక్కువ, ప్రాణం-" అనే మాటలు గుర్తుకొచ్చాయి.

మమతల పూలే ఎప్పుడూ ప్రసాదం కోరికల కవాటాల్ని తెరుస్తూ వుంటాయనిపించింది.

ఆఫీసుపనుల వొత్తిడివలన ప్రసాదం పెళ్ళికి వెళ్ళలేక పోయాను.

చాలాకాలం తర్వాత — ప్రసాదం నాకు ఉత్తరం వ్రాసేడు.

అందులో చివరి వాక్యాలు ఇలా వున్నై.

"నీకు తెలుసో తెలీదో మూర్తీ. మీ శిష్యురాలు - సరళ - నానుంచీ విడివడి వేరే వుంటోంది. ఆమె యిప్పుడు-టీచర్. నేను తన పుట్టింటివాళ్ళకి ఆసరాగా వుండటం, బంధుప్రీతి అంటూ వాళ్ళ బాధ్యతల్ని, వహించడం - ఆమె దృష్టిలో నేను చేసిన నేరాలు. తన భవిష్యత్తుకూ, తనకూ మాత్రమే నేను బాధ్యత వహించాలట. ఇదీ ఆమె అంశ. ఇదే మా వేర్పాటుకి కారణం. సిల్లీగా లేదూ ?!"

అవును సరళ సిల్లీగానే ప్రవర్తించింది!

చంద్రుడికేసి చూస్తూ నడుస్తున్నా, వెనకనుంచి చీకటి మీదబడి దబాయిస్తుందన్న నిజం—ప్రసాదంకి—ఇన్ని అనుభవాల తర్వాత కూడా-ఇంకా తెలీలేదు మరి !! ●

జెనరేషన్ థెరాపీ

"నాన్నా! మీ చిన్నప్పుడు మీ నాన్న మిమ్మల్ని కొట్టేవారా?"

"చితగ్గొట్టేవాళ్ళు-"

"మరి మీ నాన్నను చిన్నప్పుడు వాళ్ళ నాన్న కూడా కొట్టేవాడా?"

"తోలు వలిచేసే వాళ్ళు"

"అయితే మనం ఓ పని చేద్దాం నాన్నా! మనిద్దరం కలసి ఈ రౌడీ తనాన్ని ఆపేశాద్దాం."